# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 14 జూన్, 2024 | పేజీలు : 05


## సిపిఐకి బాలమల్లు చేసిన సేవలు మరవలేనివి



**ప్రజాపక్షం/కొహెడః** సిపిఐకి బాలమల్లు చేసిన సేవలు మరవలేనివని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. కొహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ వేల్పుల బాలమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి,

తరువాయి 4లో

# గ్రామాలు, తండాల్లో విద్యాభివృద్ధి జరగాలి

### ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు
### బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి సర్వే
### కలెక్టర్ రాహుల్ రాజ్,ఎమ్మెల్యే సంజీవరెడ్డి




**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ జిల్లాలోని గ్రామాలు, తండాల్లో ఇంకా విద్యాభివృద్ధి జరగాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు చేశామని, బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి సర్వే చేయడం జరిగిందని, పౌష్టికమైన ఆహారం, నాణ్యత చదువులు ప్రభుత్వ పాఠశాలలో సాధ్యమౌతాయని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డిలు అన్నారు. ప్రొఫసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట్ గ్రామం మండలం , విరోజీ పల్లి తాండ గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడిడు పిల్లలందరూ బడిలో ఉండాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, గ్రామాలు తండాలలో విద్యా వికాసం జరగాలని, బడిడు పిల్లల కోసం ఇంటింటి సర్వే నిర్వహించామని, పౌష్టికమైన ఆహారం, నాణ్యత గల విద్య కేవలం ప్రభుత్వ విద్యాలయాల్లో మాత్రమే సాధ్యమైతుందని, విద్యార్థులు బాగా చదివి మంచి ప్రయోజకులుగా తయారు కావాలని, ఇంకా పాఠశాలలో సమస్యలు ఉంటే స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని అన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు జిల్లాలో బడిబాట కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. చదువుకుంటేనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చని, ఏదైనా సాధించవచ్చు అని విద్యార్థులు సన్మార్గంలో నడవడానికి చదివే ముఖ్య కారణం అన్నారు. గతంలో ఉన్న పాఠశాలలో కంటే నేడు కొత్తదనంతో అన్ని రకాల వసతులను కల్పిస్తూ విద్యార్థులకు నాణ్యమైన, అహ్లాదకర వాతావరణం విద్యను అందించే ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలోనీ పాఠశాలలో ఇప్పటివరకు 93 పెండింగ్ పనులు పూర్తి చేశామన్నారు. పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్తు టాయిలెట్స్, వంట గదులు ,బెంచీలు తోపాటు అన్ని రకాల వసతులను ప్రభుత్వం కల్పిస్తుంది అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, అన్ని వసతులు కల్పించామని విద్యార్థులకు ఉచితంగా యూనిఫాం,టెస్ట్ బుక్స్,నోట్ బుక్స్, నాణ్యమైన భోజనం,తో పాటు అనుభవం గల ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారని,ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా బడిలోన ఉండాలన్నారు. జిల్లాలో ఉన్న పిల్లల తల్లితండ్రులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోని, తమ పిల్లలందరినీ పాఠశాలలకు పంపాలని కోరారు. అనంతరం విద్యార్థులతో స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, ఎంఈఓ బుచ్చయ్య నాయక్, తాహాసిల్దార్ గిష్మి బాయి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



### రూ.2.92 కోట్ల విలువైన కల్యాణలక్ష్మి, చెక్కులను అందజేత: ఎంఎల్ఏ జీఎస్సార్

**ప్రజాపక్షం/చిట్యాల/టేకుమట్ల/ గణపురం/రేగొం-డ/కొత్తపల్లిగోరి:** ప్రజా సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు నియోజవర్గం లోని చిట్యాల, గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాలల్లో విస్తృతంగా పర్యటించి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం పేరిట అందిస్తున్న రూ.1,00,116 లను భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు. మండలాలల్లో ఒక్కరోజే 292 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వాటి విలువ మొత్తం రూ.2,92,33,872. ఈ సందర్భంగా ఎంఎల్ఏ జీఎస్సార్ ఆయా మండలాలల్లో చెక్కులను లబ్ధిదారులకు అందజేసి అనంతరం మండలాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. గత పాలకుల కంటే భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పాలన కొనసాగిస్తుంద ని తెలిపారు. ఇది ప్రజా ప్రభుత్వమని ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతామన్నారు. ప్రతీ పేద కుటుంబానికి కూడా సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని, ఎలాంటి పైరవీలు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తున్నామని వ్యక్తపరిచారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయా మండలాల అధికారులతో పాటు చిట్యాల జడ్పీటీసీలు గొర్రె సాగర్ పులి తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా మండలాల నాయకులు గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, దొడ్డి కృష్ణయ్య, చిలుకల రాయకుమురు, గడ్డం కొమరయ్య, ఎంపీటీసీ దబ్బేట అనిల్, పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

# నిరుద్యోగులు తమ కలలను సాకారం చేసుకోవాలి

### ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** గ్రామీణ నేపథ్యం, పేదరికం, పోటీపరీక్షల సన్నద్దతకు అడ్డు కాదని, సాధించాలన్న, దృఢ సంకల్పం, పక్కా ప్రణాళికతో, పట్టుదలతో చదివితే విజయం వరిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రికగ్నైజ్డ్ ప్రవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సహకారంతో కాటారం లోని బిఎల్ఎం గార్డెన్ లో పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే 60 మంది నిరుద్యోగ యువతకు ఎస్పి కిరణ్ ఖరే గారు స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, పేదరికంతో పోటీ పరీక్షలకు దూరమవుతున్న అటవీ గ్రామాల నిరుద్యోగ అభ్యర్థులకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని, భవిష్యత్తులో ఉత్తమ అధ్యాపకుల చేత శిక్షణ ఉంటుందని, యువత మంచి స్థాయికి చేరుకోవాలని, చెడు వ్యసనాలు కు దూరంగా ఉండాలన్నారు. నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రభుత్వ ఉద్యోగం పొందడం సులువు కాదని, గట్టిగా ప్రయత్నిస్తే, అసాధ్యం ఏమీ ఉండదని ఎస్పి గారు అన్నారు. నిరంతర శ్రమ, అహర్నిశలు కృషిచేసినప్పుడు కోరుకున్న స్థాయికి చేరుకోగలమని ఎస్పి పేర్కొన్నారు. అలాగే నిరుద్యోగ అభ్యర్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలని ఎస్పి అన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి గడ్డం రామ్మోహన్ రెడ్డి, తెలంగాణ రికగ్నైసేడ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రేస్మా) కాటారం అధ్యక్షులు శ్రీశైలం, కాటారం, మాహాదేవ్ పూర్ సిఐలు నాగార్జున రావు, రాజేశ్వరరావు, కాటారం, కాళేశ్వరం, కొయ్యూరు, అడవి ముత్తారం, ఎస్సైలు అభినవ్, భవాని సేన్, నరేష్, మహేందర్, నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొన్నారు.



# ఎంపిని సన్మానించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి డబ్ల్యుఇఓ ఛైర్మన్



ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ : వరంగల్ పార్లమెంటు మెంబర్ కడియం కావ్యను ఎన్‌హెచ్‌ఆర్‌సీ డబ్ల్యుఈఓ ఛైర్మన్ మొయినోద్దీన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాలుగా వరంగల్ పార్లమెంటు స్థానాన్ని పురుషులకు మాత్రమే కేటాయించారని, ఇప్పుడు ఒక మహిళకు కేటాయించడం, ఆమె అత్యధిక మెజార్టీతో విషయం సాధించడం గొప్ప విషయమన్నారు. జాతీయ స్థాయిలో మా ఆర్గనైజేషన్ పనిచేస్తున్నదని, ప్రతీ రాష్ట్రంలో గల కమిటీలు సామాజిక సేవలో నిమగ్నమై నిర్విరామంగా కృషి చేస్తున్నారని కడియం కావ్యకు వివరించారు. మహిళా, శిశువుల హక్కులను, వాటి పట్ల గల ప్రయోజనాలను అవగాహన కల్పించేందుకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటుచేస్తున్నామని ఎంపీ కావ్యకు ఛైర్మన్ మొయినోద్దీన్ వివరించారు. ఈ విషయాలను గమనించిన ఎంపీ కావ్య మాట్లాడుతూ.. ఏ స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేస్తున్న ఛైర్మన్ మొయినోద్దీన్, ఆర్గనైజేషన్ సభ్యులను అభినందించారు. అలాగే రానున్న రోజుల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని అందుకు ఎంపీగా నా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని సానుకూలంగా స్పందించిరు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ ఆర్‌సీ డబ్ల్యుఈఓ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్, ఇన్‌ఛార్జి గనిపాక కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేణుగౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షుడు శ్యాం, కార్యదర్శి విజయ్, మహిళా విభాగపు ఉపాధ్యక్షురాలు సంధ్యారాణి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంగన్ వాడీలో అక్షరాభ్యాసం



ప్రజాపక్షం/రాయపర్తి : వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని మోరిపిరాల గ్రామంలోని అంగన్వాడి కేంద్రం 2 లో గురువారం అంగన్ వాడి టీచర్ పెండోట పద్మ అధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రులు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు మంచి విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధి ఇంపాక్ట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన



ప్రజాపక్షం/రాయపర్తి: మండలంలోని రాగన్న గూడెం, సూర్య తండా గ్రామాలలో గురువారం వృద్ధి ఇంపాక్ట్ సర్వీసెస్ , మిట్టి ప్రైవేట్ ల్యాబ్స్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు వరిలో నీరు అత్యధికంగా పెట్టడం వలన ఏర్పడే అనర్థాలపై వ్యవసాయ విస్తరణ అధికారి సాయి రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు అధికంగా పెట్టడం వలన ఆవరణంలో మిథేన్ కార్బన్నాయులు ఏర్పడి కాలుష్యం ఏర్పడుతుందని తద్వారా వరిలో సమస్యలు తలెత్తుతాయని అన్నారు. ఇది నాదికంగా వాడడం వల్ల నీటి కొరత కూడా ఏర్పడుతుందని వారు అన్నారు. ఈ సమస్యలను అధిగమించడానికి వృద్ధి ఇంపాక్ట్ సర్వీసెస్, మిట్టి ల్యాబ్స్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విధానాన్ని అములులోకి తీసుకు వచ్చిందని తెలిపారు. రైతు ఈ సూచనలు పాటించి వరిలో అధిక దిగుబడులు సాధించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వృద్ధి ఇంపాక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ సాంబరాజు, నాగరాజు,కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన గుండు చందన పూర్ణచందర్




ప్రజాపక్షం/ఖిలా వరంగల్: 42వ డివిజన్‌లోని విద్యార్థిని, విద్యార్థులందరిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. గురువారం ఉర్సు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రభుత్వం ద్వారా వచ్చిన పాఠ్య పుస్తకాలను ముఖ్య అతిథిగా విచ్చేసిన 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అంతేకాకుండా స్కూల్ యూనిఫాం పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందిస్తున్నారని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవడానికి గాను పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి పూసారాం, ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, శ్రీకాంత్, సతీష్, విజయ, స్వామి, సాలార్‌లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల సమయంలో ఇసుక లారీలు నిలిపివేయాలి: ఎస్ఎఫ్ఐ




ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలంలో రాజుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని బాలు అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ హాజరై మాట్లాడుతూ మండలంలో ఇసుక ర్యాంపులు విపరీతంగా ఉండడం వల్లనా లారీలు రోడ్డుమీద అడ్డు అదుపు లేకుండా డ్రైవర్ లు మద్యం సేవించి నడపడం వలన ఈమధ్య అనేక సంఘటనలు జరిగాయి చాలా మంది మృత్యువాత పడ్డారు ఈ సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఇసుక లారీలు రోడ్డుపై బారులు తీరి ఉండడం వలన రహదారిపై వచ్చి పోయే వాహనాలకు ఇబ్బందిగా మారింది ఆ సమయంలో యాక్సిడెంట్ అవ్వడానికి ఎక్కువ అవకాశం ఉంది. మళ్లీ లారీలు రోడ్డుకు వచ్చి రోడ్డుపైనే ఇసుక అని నేర్పే కార్యక్రమం రోడ్డుమీద పెట్టడం వల్ల రోడ్డుపైన వెళుతున్న వాహనాలకు ఇసుక కండ్లలో పడి యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. అందుకే పాఠశాల సమయాలలో ఉదయం సాయంత్రం ఇసుక లారీలు నిలిపివేయాలని రాత్రి మాత్రమే పర్మిషన్ ఇవ్వాలి అని డిమాండ్ లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు అంత ఏకమై పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు స్వామి, బైరెష్, బాలు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సి, డబ్ల్యుఇఓ ములుగు జిల్లా కార్యాలయం ప్రారంభం



ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: జాతీయ మానవ హక్కుల పిల్లలు, ఉమెన్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ ములుగు జిల్లా కార్యాలయాన్ని సంస్థ జాతీయ అధ్యక్షుడు ఫౌండర్ మహమ్మద్ మొహీనుద్దీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మొహీనుద్దీన్ మాట్లాడుతూ మానవ హక్కుల వాటి వలన కలిగే ప్రయోజనాలు గ్రామ గ్రామాన ప్రతి మహిళలకు, పిల్లలకు చేరాలని అందుకోసమే జిల్లా కేంద్రం, మండల కేంద్రాల్లో కార్యాలయాలు ప్రారంభిస్తున్నామని అన్నారు. సమాజంలో మహిళలకు, పిల్లలకు భద్రత కల్పిస్తూ వారి హక్కులను ఎలా పొందాలనే అంశంపై వారిలో అవగాహన కల్పిస్తూ గ్రామంలో కమిటీలు వేస్తున్నామని అన్నారు. అలాగే ములుగు జిల్లా అధ్యక్షుడిగా దబ్బకట్ల మనోజ్‌కుమార్‌ను నియమిస్తున్నట్లు చైర్మన్ మొయినుద్దీన్ తెలిపారు. జాతీయ మానవ హక్కుల పిల్లలు, ఉమెన్ ఎంపవర్ మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా ఎంతో మందికి న్యాయం జరిగిందని అలాగే ఎవ్వరికైనా మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే మా ఆర్గనైజేషన్‌ను సంప్రదించి తగు న్యాయం పొందవచ్చని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు సంపెట సుధాకర్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఫరానా సుల్తానా, ఉపాధ్యక్షుడు కళ్యాణి, సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు మంజుల, మూడు జిల్లాల ఇన్‌చార్జిలు గణిపాక కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/హసన్‌పర్తి: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్ భీమారంలో నాతి భాస్కర్, వీరస్వామి తల్లి నాతి రాజేశ్వరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఎమ్మెల్యే వెంట 55వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గద్దం శివరాం ప్రసాద్, సంగాల ప్రేమ్, టీఆర్‌కే రెడ్డి, డైనీతోపాటు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రిని కలిసిన వల్లిపల్లి శివప్రసాద్



ప్రజాపక్షం/మంగపేట: మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లేపల్లి శివప్రసాద్ గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మండలంలో పలు సమస్యల పరిష్కారం కొరకు కృషి చెయ్యాలని ములుగు జిల్లాకు మంగపేట మండలాన్ని అన్నివిధాలా అనేక రకాల నిదులు ఇచ్చి అన్ని విధాలా అభివృద్ధి చెయ్యాలని ముఖ్యమంత్రి ని కోరారు.

## ఎన్ఎంఎంఎస్‌కు నస్కల్ పాఠశాల నుంచి ఎంపిక



ప్రజాపక్షం/నిజాంపేట్: నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో చదువుతున్న ఈ విద్య సంవత్సరానికి గాను నగరం తండా గ్రామానికి చెందిన గుగులోత్ సుహాసిని తండ్రి విఠల్ నస్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి (ఎన్ఎంఎంఎస్) నేషనల్ మీన్స్ కం మేరిట్ స్కాలర్షిప్ ఎంపిక కాబడింది. జిల్లాలో మూడవ వ్యక్తిగా సెలెక్ట్ అయినందుకు నస్కల్ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు దళిత బహుజన జిల్లా అధ్యక్షులు సంజీవ్ కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నవర్షానికే రోడ్డెక్కిన డ్రైనేజీ నీరు



ప్రజాపక్షం/ నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని 23వ వార్డులోని గాంధీ బొమ్మ నుండి గంగపుత్ర సంఘం వెళ్లే దారిలో చిన్నపాటి వర్షానికే డ్రైనేజీలు నిండి మురుగునీరంతా రోడ్లపైకి వచ్చాయి. లోతట్టు ప్రాంతంలోని ఇళ్లలోకి వెళ్తున్నాయి. గంగపుత్ర సంఘం వద్ద కొన్నేళ్ల క్రితం ఏర్పాటుచేసిన చిన్న పైపు ప్రస్తుతం మురుగు ప్రవాహానికి సరిపోవడం లేదు. పట్టణంలోని పలు వార్డులలో పాత వాటి స్థానంలో కొత్త డ్రైనేజీలను నిర్మించినప్పటికి ఈవీదిలో ఒక్క సైడ్ డ్రైనేజీ వేయలేదు. పాత కాలువ ఎత్తు తక్కువగా ఉండటం, రోడ్డుకు మరోవైపు కాలువ లేకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా రెండు వైపులా కొత్తగా నిర్మించి, నీరు వెళ్లేలా చిన్న పైప్‌లైన్ స్థానంలో పెద్ద పైప్‌లైన్ వేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం

ప్రజాపక్షం/నర్సంపేట : ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు (శుక్రవారం ) నర్సంపేట జిల్లా ఆస్పత్రి ఆవరణలోని బ్లడ్‌బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మనోజ్ లాల్, సూపరిండెంట్ జిల్లా హెడ్ క్వార్టర్స్ హాస్పటల్ వరంగల్ డాక్టర్ గోపాల్‌లు తెలిపారు. నర్సంపేట పట్టణంలోని జిల్లా ఆస్పత్రి ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నర్సంపేట జిల్లా ఆస్పత్రిలోని బ్లడ్ బ్యాంక్‌లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని, యువకులు, వివిధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా బ్లడ్ గ్రూపింగ్ తెలుసుకునేందుకు పరీక్షలు సైతం నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కారు బైక్ డీ ఒకరు మృతి.. మరొకరికి తీవ్రగాయాలు

**ప్రజాపక్షం/రామాయంపేట:** కారుబైక్ డీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందారు.ఈ సంఘటన గురువారం మండల పరిధి లోని తొనిగండ్ల గేటు వద్ద చోటుచేసుకుంది. రామా యంపేట వైపు నుండి మెదక్ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వచ్చిన కారు డీకొట్టింది. ఈప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి హవేళి ఘన్ పూర్ మండలం శమ్నాపూర్ గ్రామానికి చెందిన చాకలి రాజయ్యగా గుర్తించారు. ఘటనా స్థలానికి చేరుకున్న రామాయంపేట పోలీసులు కేసు దర్యాప్తు జరుపుతున్నారు.

## మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** మహిళలు వ్యక్తి గత పరిశుభ్రతను పాటించాలని బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిదులు మంజుల, వసంత అన్నారు. గురువారం తొర్రూరు మండల కేంద్రంతో పాటు, మండలంలోని వెలికట్టె గ్రామంలో మహిళలు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగా హన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ మహిళలు రుతుస్రావం సమయంలో పరిశు భ్రతను పాటించాలని, అప్పుడే ఆరోగ్యంగా ఉంటా రని, ఎలాంటి అనారోగ్యానికి గురికారన్నారు. నెల సరి సమయంలో ప్యాడ్స్ ఉపయోగిండం వల్ల అనా రోగ్య సమస్యలు వస్తాయన్నారు. నెలసరి సమ యంలో మెన్స్వల్ కప్‌లను ఉపయోగించడం వల్ల చాల ఉపయోగాలున్నాయన్నారు. ఈసందర్భంగా 170 మంది మహిళలకు మెనుస్ట్రువల్ కప్‌లను ఉచితంగా పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో వై. రమ, ఎం. రమ, శైలజ, శోభ, సరిత, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జగ దేవ్‌పూర్ మేజర్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధి కారి, డిఎల్‌పిఒ లత పేర్కొన్నారు. గురువారం జగ దేవ్‌పూర్ గ్రామపంచాయతీలో ప్రత్యేక అధికారి లత , కార్యదర్శి హరిప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లా డుతూ గ్రామ ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత తప్పని సరి అన్నారు, రాభోయె వర్షాల నేపథ్యంలో మురికి నీటి కాలువ లను శుభ్రం చేయాలని సూచించారు. వాటర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని తెలిపారు. అలాగే గురువారం వేయాల్సిన సంత వేలం పాటను శుక్రవారంకు వాయిద వేసినట్లు తెలిపారు.

## మాజీ మేయర్ ఇంట్లో దొంగతనం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** నగరంలోని శివనగ ర్‌లోని మాజీ డిప్యూటీ మేయర్ కక్కె సారయ్య ఇంట్లో భారీ దొంగతనం జరిగినట్లు పోలీసులు తెలి పారు. మిల్స్ కాలనీ పోలీసుల కథనం ప్రకారం.. మాజీ డిప్యూటీ మేయర్ ఇంట్లో జరిగిన దొంగత నంలో సుమారు 15 తులాల బంగారు నగలను దొంగలు అపహరించినట్లు తెలిపారు. కాగా దొంగ తనం జరిని ప్రదేశంలో శివనగర్ క్లూస్ టీమ్‌తో విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బిసి మహాధర్నాను జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/హనుమకొండ:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరి చిన కుల జనగణన, స్థానిక సంస్థల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు తదితర సాధన కోసం ఈనెల 15న రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద మహాధ ర్నాను విజయవంతం చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఛైర్మన్ సాయిని నరేందర్ పిలుపునిచ్చారు. గురు వారం హనుమకొండ జిల్లా బాల సముద్రం సిపిఐ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన బహుజన సంఘాల రైండ్ టేబుల్ ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఒబిసి కుల సంఘాల ఆధ్వర్యంలో బిసి మహాధర్నాకు వేల సంఖ్యలో తరలిరావాలన్నారు. అధి కారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఎన్నికల్లో ఇచ్చి హామీల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహి స్తుందని ఆయన అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేసి బిసి కులగణన బిల్లు ఆమెదించి,చట్టబ ద్ధత కల్పించాలని, కులగణన విధివిధానాల కోసం నిపు ణుల కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. స్థానిక సంస్థల బిసిలకు 42శాతం రిజర్వేషన్ల ప్రణాళిక ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్య మకారుల వేదిక ఛైర్మన్ ప్రొ.కూరపాటి వెంకటనారా యణ, రాష్ట్ర నాయకులు డాక్టర్ కొంతం కృష్ణ, ఎఐఒ బిసి రాష్ట్ర కమిటీ నాయకులు కూనూరు రంజిత్ గౌడ్, రాచకొండ ప్రవీణ్‌కుమార ఎగ్గడి సుందర్ రామ్, పూలే సామాజిక న్యాయ వేదిక ఛైర్మన్ కేడం ప్రసాద్, తెలం గాణ జిల్లాల పూలే యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర ఉపా ధ్యక్షులు జంపాల విశ్వ, విశ్రాంత ఉపాధ్యాయులు సైదులు, ప్రజా గాయకులు కొమరం సాకి, బిరుదు రాజు శ్రీధర్ రాజు, మామిడి రాకేష్ పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పిఎంపి వైద్యులపై దాడులను నిలిపివేయాలి




**ప్రజాపక్షం/తొర్రూరు :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి, పిఎంపీ వైద్యులపై నిర్వహిస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని ఆర్ఎంపి, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మహబాదు జిల్లా కార్యదర్శి అన్నవరపు వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం మహబాదు జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలో సంఘం తొర్రూరు మండల శాఖ ఆధ్వర్యంలో తొర్రూరు పట్టణంలోని పాలకేంద్రం నుండి బస్టాండ్ మీదుగా అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా వెంకన్న మాట్లా డుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు కార్పోరేట్ ఆసుపత్రులకు వెళ్ళలేక, చిన్న చిన్న వ్యాధులతో బాధపడుతున్న వారు గ్రామీణ వైద్యుల వద్దకు వచ్చి ప్రథమ చికిత్స చేయించుకుం టుంటే ఆర్ఎంపి, పీఎంపీలను రాష్ట్ర ప్రభుత్వం భయ భ్రాంతులకు గురిచేస్తూ దాడులు నిర్వహించడం ఎంత వరకు సమంజసం అన్నారు. గత 30 సంవత్సరాల నుండి పాలకులు ఆర్ఎంపి, పీఎంపిలకు అనేక హామీ లను ఇవ్వడం తప్ప ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ఎంపి, పీఎంపిల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఎస్‌కె అంకూస్, భీమయ్య, సత్యం, హనుమంతు, అంబదాస్, వెంకటేష్, నవీన్, ప్రకాశ్, క్రాంతి, రాజమౌళి, ప్రభా కర్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డిఇఒను సన్మాణించి పార్ట్‌టైమ్ ఇన్‌స్టక్టర్స్



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ జిల్లాలోని విద్యాశాఖలో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఇన్‌స్టక్టర్లను రెన్యు వల్ చేయడంతో వారంతా గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి రాము ను సన్మాణించారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఈఓను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పిఐఐల సంఘం జిల్లా అధ్యక్షులు జె దిలిప్‌కుమార్ మాట్లాడుతూ పాఠశాలల్లో తాము తమను రెన్యువల్ చేయడంతో డిఇఓ కీలక పాత్ర పోషిం చాడన్నారు. తమకు కుట్టుమిషన్లు, మెటీరియల్స్ అందిస్తే పిల్లలకు మరింత సేవలు చేస్తామన్నారు. డిఈఓ రాము మాట్లాడుతూ పార్ట్‌టైమ్ ఇన్‌స్టక్టర్లు నిబద్ధ తతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్ట్‌టైమ్ ఇన్‌స్టక్టర్ల సంఘం నాయకులు ఎ రఘుపతి, మంజుల, జుబేదా, రమణకుమార్, బిక్షపతి, మహేందర్, నేతి అరుణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు ప్లాస్టిక్ వాడకంతో పెనుప్రమాదం



**ప్రజాపక్షం / వేలేరు :** నేటిఆధునిక సమాజంలో మాన వుడి మార్కెట్ సంస్కృతి ప్లాస్టిక్ ను వినియోగించుకోవ డంవలన మానవున్ని భానిసగా చేసిందని ప్రస్తుతం మానవుడు ప్లాస్టిక్ వాడకంతో మానవమనుగడకు పెను ప్రమాందగా మారిందని వేలేరు గ్రామకార్యదర్శి జూలూరి రవికుమార్ అన్నారు గురువారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాల యంలో గ్రామంలోని మహిళలు,గ్రామస్తులతో ప్లాస్టిక్ నివారణగూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహణ సంధర్భంగా మాట్లాడారు నేడు మానవ సమాజం ఎదు ర్కొంటున్న అతిపెద్దముప్పు కాలుష్యం,విసర్జిత పదార్థా లద్వారా గ్రామాలల్లో పట్టణాలలో ఉత్పత్తయ్యే వ్యర్థా లకు చాలావరకు ప్లాస్టిక్ బాధ్యతవహిస్తోంది.గతకొన్నే ల్లుగా ప్లాస్టిక్ వినియోగం విపరీతంగాపెరిగిపో యింది.ప్లాస్టిక్‌ను చట్టంద్వారా నియంత్రించినప్పటికి ఆచరణలో అదిఅంతగా ప్రభావం చూపలేకపోతోందని దీనివలన కలిగే సమస్యలు ప్లాస్టిక్‌ను విచ్చలవిడిగా పడ వేయడంవలన చెరువులు,నదులు,సముద్రాలలో కలిసి మురుగునీరుగామారి నీరుకుల్లిపోయి భూగర్భజలా లను కలుషితం చేసిపర్యావరణమే కలుషితమవడమేకా కుండా ప్లాస్టిక్ ను కాల్చివేడంవలన ఉత్పత్తయ్యే డయా క్సిన్ అనేవిషపదార్థం ప్రాణాంతక వ్యాధులకు కారణ మౌతోందని ఇంకా దోమలు తయారై దోమకాటుకు గురికావాడంవలన మలేరియ,బోధేకాలు లాంటివి రావ డంతోపాటు విషజ్వరాలు వస్తాయని సకాలంలో వర్షాలు పడకపోవడంతో సకలజీవరాసులకు పెనుప్ర మాదం ఏర్పడే సమస్యవస్తోంది కనుక గ్రామంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా ప్లాస్టిక్ నివారణపై అవగాహనకలిగి ఉండాలని కోరారు ప్లాస్టిక్ వాడకంపై కూడా చట్టపర మైన చర్యలు తప్పవని అన్నారు కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి జూలూరి రవికుమార్,కారోబార్ చౌదరి సిద్దే శ్వర కళ్యాణ్,గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరాలయం హుండీ లెక్కింపులో 9.25 లక్షల ఆదాయం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట వెంకటేశ్వరాలయం హుండి లెక్కింపు గురువారం దేవదాయ ధర్మదాయ సహాయ కమిష నర్ శివరాజ్ సహాయకమిషనర్, ఆలయ ఈఓ విశ్వనాధశర్మ, ఛైర్మన్ రమేశ్ విష్ణుల ఆధ్వర్యంలో చేపట్టారు. జనవరి 25 నుండి జూన్ 13 వరకు 141 రోజులకు 9.25.514 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హుండి లెక్కింపు ద్వార వచ్చిన డబ్బులు 9.25.514 రూపాయలు ఎపిజివిబి బ్యాంకులో జమచేసి నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వికాసతరంగణి భక్తులు, ఆలయ అర్చకులు, వెంకటరమణచార్యులు. కృష్ణమాచార్యులు, శేషాచా ర్యులు. నర్సింహచార్యులు, సిబ్బంది బిక్షపతి, శ్రీనివాస్, అమర్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు



**ప్రజాపక్షం/కొహెడః** ప్రైవేట్ వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని కొహెడ మండల ఎంపీటీసీ ఖమ్మం స్వరూప వేంకటేశం అన్నారు.కొహెడ మండలంలోని బాడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీఎస్ స్కూల్‌లలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ లను ఎంపిటీసీ ఖమ్మం స్వరూప వేంకటేశం అందజేశారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ డబ్బులు ఖర్చు పెట్టుకొని కోనుక్కొనే విద్యకు రెట్టింపుగా ఉచిత విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి ప్రభుత్వ బడులను కాపాడాలని విద్యార్థుల తల్లిదం డ్రులకు పిలుపునిచ్చారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు రాగటి సంజీవ్, బి కిషన్ కుమార్‌లను శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహేష్ బాబు, నీలిమ, ఉపాధ్యా యులు వేణుగోపాల్‌రెడ్డి, వంశీ, సంతోష, మమత, మమత, సంధ్య, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కడియం కావ్యను కలిసిన శ్రీనివాస్



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రానికి చెందిన జిల్లా సాంస్కృతిక సేన అధ్యక్షులు బోయిని శ్రీనివాస్ గురువారం హనుమకొండలోని స్టేషన్‌ఘణ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహ రిని, వరంగల్ ఎంపీ కడియం కావ్యను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారిద్దరిని సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వరంగల్ బ్రాంచ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ అర్జున్ ఎస్ దావేకి జన రల్ మేనేజర్‌గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా వారిని గురువారం వరంగల్ కాటన్ మిల్లర్స్ అండ్ ట్రేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్య క్షుడు చింతలపల్లి వీరారావు ఆధ్వర్యంలో కాటన్ ఇండస్ట్రీస్ యాజ మానులు పూలబొకే ఇచ్చిన శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కట్కూరి నాగభూషణం, మల్లారెడ్డి, శ్రీమన్నారాయణ, ప్రతినిధి కూకట్ల సత్య నారాయణ, కార్యవర్గ సభ్యులు అరకాల శ్రీనివాస్‌రెడ్డి, దొంతుల మోహన్, వేనిశెట్టి వెంకటేశ్వర్లు, మిరుపాల బాబురావు, కటుకూరి సత్యనారాయణరెడ్డి, పాలడుగుల రతన్ తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

ప్రజాపక్షం/టేకుమట్ల ః చలివాగుపై వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. గురువారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మండలంలోని రాఘవా రెడ్డిపేట మధ్య చలివాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన వర్షాల వరద ఉధృతికి రాఘవారెడ్డిపేట గ్రామాల మధ్య చలివాగు పై ఉన్న వంతెర కొట్టుగా పోగా నూతనంగా వంతెన నిర్మాణానికి ప్రభుత్వం 4.70 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.రవాణాకు ప్రజలకు ఇబ్బంది రాకుండా వాన కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలోని వాగు అవతలి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వంతెన నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొటగిరి సతీష్ గౌడ్ ,జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,ఎస్ఎస్ఆర్ సంపత్‌రావు,అప్పం కిషన్,తోట గట్టయ్య,పొలాల సరోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## సిపిఐకి బాలమల్లు చేసిన సేవలు మరవలేనివి

(మొదటిపేజీ తరువాయి)

సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి పరామర్శించి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ వేల్పుల బాలమల్లు కొహెడ ప్రాంతంలో ప్రజా సమస్యలపై 30 ఏళ్లుగా సుదీర్ఘంగా పోరాటాలు నిర్వహించారని, పార్టీ నిర్మాణం కోసం నిజాయితీగా, నిబద్ధతతో పని చేసారని, చిన్నతనం నుండే ఉద్యమాల వైపు ఆకర్షితులై నమ్ముకున్న సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషి చేశారని గుర్తు చేశారు.బాలమల్లు అకాల మరణం చాలా బాధాకరం అని, తాను లేకపోవడం పార్టీకి తీరని లోటని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఎల్లవేళలా తోడుగా ఉంటుందని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కనుకుంట్ల శంకర్, కిష్టపురం లక్ష్మణ్, మండల కార్యదర్శి ముంజ గోపి, జేరిపోతుల జనార్ధన్, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్, బండారు లక్ష్మణ్, తాళ్లపల్లి ఎల్లయ్య, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకు కొట్టుకుపోయిన రేకులు, కుప్పకూలిన కోళ్ల ఫారం



ప్రజాపక్షం/శివ్వంపేట: శివ్వంపేట మండలం రూప్లతండా పంచాయతీ పరిధిలోని పోతిరెడ్డిపల్లితండాలో బానవత్ లక్ష్మి కి చెందిన రేకుల ఇంటికి గల రేకులు గాలిదుమారానికి ఎగిరిపోయి కొట్టుకుపోయాయి. దీంతో బాధితులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబీకులు కోరారు. అదేవిధంగా మండలంలోని లింగోజిగూడ గ్రామానికి చెందిన దొంతి లక్ష్మ కు చెందిన కోళ్ల ఫారం గాలిదుమారానికి కుప్పకూలి అందులోని కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో బాధితులు బోరున విలపించారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## మారుమూల ప్రాంతంలో ఉత్తమ సేవలందిస్తున్నారు

ప్రజాపక్షం/మహాదేవపూర్: ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయులుగా మారుమూల ప్రాంతంలో ఉత్తమ సేవలందిస్తున్నారని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు.గురువారం కాటారం మండలంలోని బిఎల్ఎం గార్డెన్‌లో విద్యార్థులకు ఉన్నతంగా తీర్చిదిద్దడానికి చేస్తున్న కృషిలో భాగంగా కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందించారు.ఇందులో భాగంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు మద్దు మధును శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా మద్దు మధు తమ కృషికి ఫలితంగా కళ్లు,చెవులకు సంబంధించి ప్రత్యేక భాషను దాని లిపిని తయారుచేసి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడంతో జిల్లా,రాష్ట్ర స్థాయిలో గవర్నర్ చేతుల మీదుగా సన్మానం అందుకున్న సందర్భంగా ఉపాధ్యాయుడు మద్దు మధును సన్మానించామని అన్నారు.ఈ సందర్భంగా నిస్వార్థంగా విద్యార్థులకు అందిస్తున్న సేవలకు గాను పలువురు అభినందించారుఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## పాలమాకుల సహకార సంఘంలో జరిగిన అవకతకలపై చర్యలేవీ..?



ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్: నంగునూరు మండలంలోని పాలమాకుల సహకార సంఘంలో 2014లో జరిగిన అవకతవకలపై ఇప్పటి వరకు చర్యలు చేపట్టక పోవడం బాధకరమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు పేరాల తిరుపతి రావు అన్నారు.గురువారం సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులతో కలిసి వారు మాట్లాడారు.2014వ సంవత్సరంలో అప్పటి సహకార సంఘం చైర్మెన్ కొంత మంది రైతుల పేరు మీద వారికి తెలియకుండా అప్పు తీసుకున్నట్లు పత్రాలు సృష్టించి డబ్బులు కాజేశారని ఆరోపణలు వచ్చాయన్నారు.ఆరోపణపై ఆడిట్ అధికారులు ఆడిట్ రిపోర్టులో అవకతవకలు జరిగిన మాట వాస్తవమేనని రిపోర్టు ఇచ్చారని తెలిపారు.అయిన నేటి వరకు డబ్బులు ఎందుకు రికవరీ చేయలేదని ప్రశ్నించారు.అవకతవకల్లో రైతుల పేర్లు వాడుకున్న వారి పేర్లు ఇప్పటికి అలాగే చూపెడుతుందని దీని వల్ల ఏ బ్యాంలులో కూడా రుణం రావడం లేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి సమస్యను పరిష్కరించి అవినీతికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీజేపీ నాయకులు రమేష్ గౌడ్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపానికి గురై వివాహిత ఆత్మహత్య..



ప్రజాపక్షం/బెజ్జంకి: మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని దాచారం గ్రామంలోని రాంసాగర్‌లో గురువారం చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు సిద్దిపేట జిల్లా,కొండపాక మండలం అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కుసుంబ కనుకవ్వమల్లేషం కూతురు నర్మద (28)ను రాంసాగర్‌కు చెందిన ఘనపురం తిరుపతితో 2013లో వివాహం జరిపించారు.వీరికి పాప (6),బాబు (4) సంతానం.కుటుంబ విషయంలో ఇరువురు ఒకరినొకరు ద్వేషించుకోవడంతో నర్మద మనస్తాపానికి గురై ఈ నెల 11న ఇంటి వద్ద పురుగుల మందు సేవించించగా గమనించిన కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్సనందించగా చికిత్స పొందుతూ మృతి చెందింది.మృతురాలి తల్లి కుసుంబ కనుకవ్వ పిర్యాధు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## కాంగ్రెస్ వచ్చిన నేడు నెలల్లోనే అన్నదాతల బతుకులు ఆగం



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః కాంగ్రెస్ వచ్చిన నేడు నెలల్లోనే అన్నదాతల బతుకులు ఆగమయ్యాయని స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వం నుంచి రైతులకు ఇంత వరకు అందని సహాయం కేసీఆర్ పాలనలో సాగుకు ముందే పంట పెట్టుబడి సహాయం అందించిన, రైతులను రాజును చేసిన కేసీఆర్ కాంగ్రెస్ పాలనలో ఇంత వరకు రైతులకు అందని సహాయం రైతులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు అంత చూపని ప్రశ్నించారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అప్పు చేసి మరి విత్తనాలు ఎరువులు కొంటున్నారన్నారు. రైతులను అప్పులో వేయకండి ప్రభుత్వం వెంటనే రైతు భోరోసా ను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.

## ఆశలకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలి



ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధిః ఆశలకు పరీక్ష విధానాన్ని రద్దు చేయాలని , ఆశలకు ఫిక్స్‌డ్ వేతనం 18 వేలు ఇవ్వాలని, ఆశాలకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని, ఆశలపై అధికారుల వేదింపులు ఆపాలని ఆశాల ధర్నాతో కలెక్టర్ రేట్ వరకు ధర్నా కార్యక్రమం సీఐటియు ఆధ్వర్యంలో స్థానిక కేవల్ కిషన్ భవన్ నుండి ర్యాలీగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్న నిర్వహించి అనంతరం ఆర్డీకు వినతి పత్రం అంజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి సాయిలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆశలపై కక్ష గట్టి పరీక్ష విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేసిందని ఆశలకు అసలు పరీక్ష లేకుండానే ఉద్యోగం వచ్చిందని అన్నారు. ఇలా తీసుకోస్తే దీనికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన సమయం వస్తుందన్నారు ఆశలకు నెలల వేతనాలు రాక అనేక ఇబ్బంది పడుతున్న ప్రభుత్వ మాత్రం పట్టించుకోకపోవడం చాలా దారుణమని అన్నారు. డబ్బులు ఇవ్వకుండా పనులు ఏలా స్టేషనరీ ఖర్చు అదనంగా ఉందని ఇది సరైన విధానము కాదు. కాబట్టి పెండింగ్ లెప్రసీ బిల్లును వెంటనే మంజూరు చేయాలి, పెండింగ్ బిల్లులు మా బ్యాంకు అకౌంట్లో చేరిన తర్వాతనే ఈ సంవత్సరము లెప్రసీ సర్వే చేపడతామని తెలియజేస్తున్నాం వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటియు నాయకులు యాదగిరి మహిపాల్ విద్యాసాగర్ ప్రవీణ్,వరలక్ష్మి , వీరమణి, విజయ మంగ ,సునీత రజిత విజయ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు ఎత్తివేయాలి



ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి: నాడు రాజస్థాన్ వలస కార్మికుడు పురోహిత్, ముదుపుగల్ కార్మికుడు భూముల వీరన్నలు నాటి మాజీ ఎమ్మెల్యే ఇంటిపై పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మరణిస్తే అతనికి ఆ ఇంటి యజమాని మాజీ ఎమ్మెల్యే న్యాయం చేయాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని సిపిఐ, ఏఐటీయూసీ, కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తే అక్రమంగా కేసులు కేసులు పెట్టారు. ఈ కేసులో భాగంగా నేడు మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైనారు. ఈ సందర్భంగా పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ పెయింటింగ్ కార్మికులకు న్యాయం చేయాలని కోరితే అక్రమ కేసులు పెడతారా అన్నారు మరణించిన వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రజలందరూ పెద్ద ఎత్తున ఆందోళన చేస్తే నాడు నాయకులు ప్రజలపై అక్రమంగా లాటి చార్జ్ చేశారన్నారు అప్పటి కేసులలో భాగంగా కార్మికులకు న్యాయం కోసం పోరాడిన నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని అన్నారు వెంటనే అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. హాజరైన వారిలో సిపిఐ మండల కార్యదర్శి తండ సందీప్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శంకర్, తండ పెద్దులు ఇంద్రారెడ్డి భూముల బిక్షపతి, రాందాస్, చంద్రమౌళి యాస మధు బొడ్డు పెళ్లి యాకయ్య రాజు హాజరైనారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి



ప్రజాపక్షం/కాటారం: మండలంలోని దామరకుంట గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బపల్లి గ్రామ సమీపంలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విలాసాగర్ గ్రామానికి చెందిన కాపర బోయిన రాజయ్య, దామరకుంట గ్రామానికి చెందిన ఐలాపురం బాపు గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇద్దరు దామరకుంట నుండి విలాసాగర్ వెళ్తుండగా, రుద్రారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పల్సర్ బైక్ వచ్చి లారీని ఓవర్టేక్ చేయబోయే సమయంలో ఎదురుగా వచ్చి రెండు బైకులు ఢీకొనడంతో నలుగురు వ్యక్తులు కింద పడ్డారు. కింద పడ్డ రాజయ్య, బాపు లేచే సమయంలో అదే రహదారిపై వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఆ ఇద్దరు వ్యక్తులపై నుండి వెళ్లడంతో రాజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఐలాపురం బాపుకు తలకు తీవ్రమైన గాయాలు కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గం మధ్యలోనే మృతి చెందారు. ఇద్దరు వ్యక్తులకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ఇసుక ట్రాక్టర్ విలాసాగర్ గ్రామానికి చెందిన వ్యక్తి దాన్ని గ్రామస్తులు తెలిపారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సిఐ నాగార్జున రావు, ఎస్సై అభినవ్ గ్రామస్తులకు నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న మహిళ అరెస్ట్

## 59 కేజీల ఎండుగంజాయి సెల్ఫోన్ స్వాధీనం

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** భారిమితంలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న అంతరాష్ట్ర మహిళను గార్ల పోలీసులు అరెస్టు చేశారు. సీఐ రవికుమార్ తెలుపిన వివరాల ప్రకారం గురువారం సాయంత్రం గార్ల ఎస్సై జీనత్ కుమార్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో ఒక మహిళ మూడు ట్రాలీ బ్యాగులతో వెళ్తున్న క్రమంలో పోలీసులను చూసి రైల్వే స్టేషన్లోకి పారిపోయేందుకు ప్రయత్నించగా అనుమానం వచ్చిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని ఆమె బ్యాగులను తనిఖీ చేయగా ఆమె బ్యాగులలో చుట్టిన గొడుమరంగులో సుమారుగా 59కేజీల గంజాయి ప్యాకెట్లు ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకుని ఆమెను స్టేషన్ కు తరలించి విచారించగా ఆ ఆదివాసీ మహిళ పేరు లిల్లీ మాలిక్ గా ఆమె ఒరిస్సా రాష్ట్రం గాజపాడి కర్చబడి పంక గ్రామం అని తెలిపినట్టు ఆమె గంజాయితో ఒరిస్సా నుండి ముంబై కి రవాణా చేసే క్రమంలో కొనార్క్ ట్రైన్ లో పోలీసులను చూసి భయంతో లలో దిగినట్టు తెలిపిందని, తండ్రి లేకపోవడంతో ముగ్గురు అక్కచెల్లెళ్ళు ఉన్న ఆమె కుటుంబాన్ని నడిపేందుకు ఆమె ఆ వృత్తిని ఎంచుకున్నట్టు తెలిపిందని సీఐ రవికుమార్ తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసినట్టు పట్టుబడ్డ గంజాయిని కోర్టుకు మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని యువతపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని మత్తు పదార్ధాలకు యువత అలవాటు పడితే వారివల్ల కుటుంభాలే ఆగమవుతాయని ఎవరైనా అనుమానాస్పద స్థితిలో కనిపిస్తే పోలీసులకు తెలియపరచాలని అన్నారు. మాదకద్రవ్యాలు, మత్తుపదార్ధాలు సేవించినా, అమ్మినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని సీఐ అన్నారు. ఈ కేసును చేధించిన గార్ల ఎస్సై జీనత్ కుమార్, ఏఎస్సై రవీందర్, సిబ్బంది సతీష్, యండి సిరోజ్ పాషా, పుష్ప కుమారి, మంగిలాల్ ను ఎస్పీ సుదీర్ రాంనాద్ కేకెన్ అభినందించినట్టు తెలిపారు.





## లారీల గడ్డ ఆదాయం రూ.9,35,000



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండలంలోని నవాబుపేట గ్రామంలోని శ్రీకోదండరామస్వామి దేవాలయంలో అంగడిలో భాగంగా గురువారం దేవాలయ ఈవో లక్ష్మిప్రసన్న, దేవాలయ ఇన్స్పెక్టర్ సుమతి ఆధ్వర్యంలో వేలంపాట నిర్వహించగా లారీల గడ్డ ఆదాయం రూ.9,35,000 వచ్చింది. ఈ సందర్భంగా అధికారులు లక్ష్మిప్రసన్న, సుమతి మాట్లాడుతూ లారీల గడ్డకు రూ.9,35,000 గోసుల శ్రీనివాస్ వేలంపాటలో దక్కించుకోగా, మాలోతు మధుసూధన్ పగ్గాలు అమ్ముకునేందుకు రూ. 3,15,000లకు దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కే మోహన్, రవి తేజ, రమేష్, యెల్లాగౌడ్, సిద్దుగౌడ్ పాల్గొన్నారు.

## మృతిడి కుటుంబ సభ్యులకు పరమార్శ

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రానికి చెందిన సొసైటి మాజీ సీఈఓ పోషాల మొగిలి ఇటీవల అనారోగ్య సమస్యతో భాధపడుతూ మృతి చెందగా శోకసముద్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారయణ పరమార్శించారు.ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ మెంబర్ చోటమియా,రేపాక రాజేందర్,తదితరలు పాల్గోన్నారు.

## ఆర్ఎంపి, పిఎంపి సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వినతిపత్రం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఆర్ఎంపీ, పీఎంపీ సమస్య పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి గురువారం ఆ సంఘం రాష్ట కమిటి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం అసోసియేషన్ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు వేణు, బిర్రు సోమేశ్వర్‌లు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని సీఎంకు వివరించగా సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. తమ సమస్యలు తెలుపగానే వెంటనే స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు.

## గుడుంబా స్థావరాలపై విరుచుకుపడ్డ పోలీసులు




**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** మహబూబాబాద్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గుడుంబా సావరాలపై దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ నుండి అధికారులు సిబ్బంది కలసి గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 42 కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే 1,60,800 రూపాయల విలువ చేసే 402 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకొని, 11,10,000 రూపాయల విలువ చేసే 11100 లీటర్ల చెక్కెర పానకాన్ని ధ్వంసం చేసినట్లు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జరిపిన ఈ దాడులలో అధికారులు మరియు సిబ్బంది కలిపి 142 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపిఎస్ మాట్లాడుతూ, మహబూబాబాద్ జిల్లా పరిధిలో నాటు సారా స్థావరాలపై విస్తృత దాడులు నిర్వహించి 42 కేసులు నమోదు చేసి, 402 లీటర్ల నాటు సారా, 11100 లీటర్ల బెల్లం/ చెక్కెర పానకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని తెలిపారు. గుడుంబా స్థావరాలకు చోటు లేదని ఎవరైనా ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పటిక బెల్లం అక్రమ రవాణా పైన ద్రుష్టి పెట్టాలని అన్నారు. గుడుంబా వాళ్ళ జరిగే నష్టాలని అన్ని గ్రామంలో ప్రజలకు తయారీదారులకు అవగాహనా కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ రైడ్స్ లో పాల్గొన్న అధికారులకు సిబ్బందికి ఎస్పీ గారు అభినందనలు తెలిపారు.

## కేంద్రమంత్రులను కలిసిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** నూతన కేంద్రమంత్రులను బీజేపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రమంత్రులుగా ప్రమాణస్వీకారం చేసి బొగ్గు, మైనింగ్ శాఖ మాత్యులుగా పదవి బాధ్యతలు స్వీకరించిన గంగాపురం కిషన్‌రెడ్డిని, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన బండి సంజయ్‌కుమార్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌ని గురువారం డోర్నకల్ అసెంబ్లీ ప్రబారి, బీజేపి రాష్ట్ర నాయకులు బేజాడి బీరప్ప, బీజేపి సీనియర్ నాయకులు బల్ల శ్రీనివాస్, దామోదర్‌రెడ్డి, ఇతర నాయకులు దేశరాజధాని న్యూఢిల్లీలోని వారి కార్యాలయాలలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## మిషన్ భగీరథ సర్వే గడువులోపు పూర్తిచేయాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మిషన్ భగీరథ ఇంటింటి సర్వే వారం రోజుల్లో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి విద్యాలత అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని ములుకనూరు, కొత్తపల్లి గ్రామాల్లో జరుగుతున్న మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను పరిశీలించారు. మండలంలోని బొల్లోనిపల్లి, విశ్వనాథ కాలనీ గ్రామాల్లో సర్వే పూర్తయిందని, మిగిలిన గ్రామాల్లో త్వరితగతిన సర్వే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి మంచినీటి పథకం ద్వారా నీళ్లు అందుతున్నాయా, ఎన్నిరోజులకు ఒక సారి నీటి సరఫరా జరుగుతుంది, ఎన్ని కుళాయిలు ఏర్పాటు చేసారు, నీటిని గ్రామాల్లో వాడుతున్నారా.. అనే వివరాలు భగీరథ ట్యాప్ కనెక్షన్ యాప్‌లో నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వీరేశం, పంచాయితీ కార్యదర్శులు పూర్ణచందర్, అనంతరెడ్డి, పాల్గొన్నారు.

## ఎంపిని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ శ్రేణులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** ఇటీవల జరిగిన వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టి ఎంపీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యను గురువారం మండల కాంగ్రెస్ పార్టి శ్రేణులంతా హన్మకొండలోని క్యాంపు కార్యయంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులంతా కలిసి కడియం కావ్యను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు స్టేషన్‌ఘణపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో బేటీ అయి పలు అంశాల పట్ల చర్చించారు. కడియం కావ్యను కలిసిన వారిలో నీడిగొండ పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నరసింహరెడ్డి, కంచనపల్లి పీఏసీఎస్ చైర్మన్ చీమలపాటి రవీందర్, కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు ఐత జయరాములు, రాపోలు రామ్మూర్తి, గాదె మహేందర్‌రెడ్డి, బాలపురి రాజేందర్, నీలం యువరాజ్, రాపోలు పృథ్వి, న్నారు.

## సిఎంను, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిలను కలిసిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పాలకుర్తి:** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కెటాయించి పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించాలని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను మంజూరు చేయాలని విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సిరెడ్డి గురువారం హైధరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి దీపాదాస్ మున్షీలను వేరువేరుగా కలిసి నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇంచార్జి ఝాన్సిరెడ్డిలు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అధిక నిధులు కెటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరామని తెలిపారు. పాలకుర్తి చెన్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలని సీఎంను కోరడంతో సానుకూలంగా స్పందించారన్నారు. ఇతర సమస్యలను పరిష్కరించాలని సీఎంను కోరడం జరిగిందని సీఎం సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారన్నారు.

## నిషేధిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** నిషేధిత గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అన్నారు. సీపీ అంబర్ కిషోర్ ఆదేశానుసారం మండల కేంద్రంలో కిరాణ షాపులను, పాన్ షాపులలో తనిఖీలు నిర్వహించి నిషేదిత గుట్కాలు అమ్మకూడదని అమ్మితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. ఆయన వెంట పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయి ప్రసన్నకుమార్, పాల్గొన్నారు.